క్లుప్తంగా

సైన్స్‌ఫేర్‌లో ప్యాపిలి విద్యార్థుల ప్రతిభ


విద్యార్థులను అభినందిస్తున్న హెచ్‌ఎం

ప్యాపిలి: స్థానిక బాలుర ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు నంద్యాలలో జరిగిన సైన్స్‌ఫేర్‌లో ప్రతిభ చాటుకున్నారు. అక్టోబర్ 31న నంద్యాలలోని శాంతినికేతన్ పాఠశాలలో జిల్లా స్థాయిలో 31వ జాతీయ సైన్స్ కాంగ్రెస్ నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా 180 ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. ఏడు పాఠశాలలు రాష్ట్ర స్థాయికి ఎంపిక కాగా ప్యాపిలి బాలుర ఉన్నత పాఠశాలతో పాటు మరో రెండు పాఠశాలల విద్యార్థులు కన్సోలేషన్ బహుమతులు సాధించారు. బాలుర ఉన్నత పాఠశాల హెచ్‌ఎం పద్మాబాయి సైన్సు ఉపాధ్యాయుడు శేఖర్‌తో పాటు ప్రతిభ చాటుకున్న విద్యార్థులు గఫూర్, వెంకటేశ్, భరత్, యోగి తదితరులను అభినందించారు.

అంగన్‌వాడీ పోస్టులకు దరఖాస్తు చేసుకోండి

బనగానపల్లె రూరల్ : బనగానపల్లె ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలో ఖాళీ అంగన్‌వాడీ, మినీ అంగన్‌వాడీ కార్యకర్త, ఆయా పోస్టులకు ఈ నెల 15వ తేదీలోపు దరఖాస్తులు చేసుకోవాలని సీడీపీఓ ఉమామహేశ్వరమ్మ తెలిపారు. కొలిమిగుండ్ల మండలంలోని గోరుమానుపల్లె అంగన్‌వాడీ సెంటర్ మినీ అంగన్‌వాడీ కార్యకర్త పోస్టు ఎస్సీకి కేటాయించినట్లు తెలిపారు. అలాగే అంగన్‌వాడీ ఆయా పోస్టులకు సంబంధించి బనగానపల్లె మండలం చిన్నరాజుపాలెం తండా అంగన్‌వాడీ సెంటర్ ఎస్టీకి, కొలిమిగుండ్ల మండలం కొండమనాయునిపల్లి అంగన్‌వాడీ సెంటర్ బీసీ–బీకి, కోవెలకుంట్ల పట్టణంలోని అంగన్‌వాడీ సెంటర్–2 బీసీ–బీకి కేటాయించినట్లు వివరించారు. ఆసక్తి అర్హత కలిగిన స్థానికులైన వివాహిత మహిళలు 10వ తరగతి పాసై, 21 నుంచి 35 ఏళ్లలోపు కలిగి ఉండాలన్నారు.

అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు

డోన్ టౌన్ : సమాజంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించే అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడేవారిని ఉపేక్షించేది లేదని, కఠిన చర్యలు తప్పవని పట్టణ సీఐ ప్రవీణ్ కుమార్ హెచ్చరించారు. పట్టణంలోని ఇందిరానగర్, పాతపేట, చిగురుమాను పేట, కొత్తపేట, శ్రీనివాస సినిమా థియేటర్ కాలనీల్లో పోలీసులు నాలుగు బృందాలుగా ఏర్పడి కార్డెన్ సర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా పలు ఇళ్లలో సోదాలు నిర్వహించి హెచ్చరికలు జారీ చేశారు. శాంతిభద్రతల పరిరక్షణకు ప్రతిఒక్కరూ సహకరించాలని సీఐ సూచించారు. కార్యక్రమంలో ఎస్‌ఐలు శరత్ కుమార్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి హాకీ పోటీలకు ఏనుగుమర్రి విద్యార్థులు


ఎంపికైన విద్యార్థులతో ఉపాధ్యాయులు

ప్యాపిలి: మండల పరిధిలోని ఏనుగుమర్రి ఉన్నత పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి హాకీ పోటీలకు ఎంపికయ్యారు. ఇటీవల కర్నూలులో జరిగినఅండర్ 17 విభాగంలో రుత్విక ప్రసన్న, అండర్ 14 విభాగంలో మనీషా, బాలుర విభాగంలో గణేశ్, వరుణ్ నాయుడు ప్రతిభచాటి రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత సాధించారు. ఈ మేరకు పాఠశాలలో బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జ్ హెచ్‌ఎం బుజ్జన్న, పీడీ పాల్ విజయ్ కుమార్, ఉపాధ్యాయులు మారతమ్మ, సోనీ, నాగాంజనేయులు, కృష్ణానాయక్, ఉమాదేవి పాల్గొన్నారు.

రామకృష్ణాపురంలో హెల్త్ క్యాంప్


చిన్నారికి వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్

బనగానపల్లె : మండలంలోని రామక్రిష్ణాపురంలో బుధవారం ఎంపీడీఓ శివరామయ్య అధ్యర్యంలో డాక్టరర్లు జగనన్న ఆరోగ్య సురక్ష హెల్త్ నిర్వహించారు. వైద్యులు ఫిరోజ్, శివశంకరుడు, మంగ్యానాయక్ తదితరులు 900 మందికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించి అవసరం మేరకు ఉచితంగా మందులు అందజేశారు. కార్యక్రమంలో ఇన్‌చార్జ్ తహసీల్దార్ కిశోర్‌కుమార్‌రెడ్డి, ఎంపీహెచ్‌ఈఓ సుబ్బరాయుడు, సర్పంచ్ లక్ష్మీదేవి, స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థిని ఆత్మహత్య

సంజామల: మండల పరిధిలోని ఆల్వకొండ గ్రా మానికి చెందిన ఓ విద్యార్థిని ఇంట్లో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుంది. కాంచుగారి మహబుబ్ ఉస్సేన్, షషిమున్ దంపతుల పెద్ద కుమార్తె కాంచుగారి కౌసర్ జాహా(14) మంగళవారం ఆత్మహత్య పాల్పడింది. కౌసర్ జాహా గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తొమ్మిదవ తరగతి చదువుతుంది. తల్లితండ్రులు బాగా చదువుకోలని మందలించడంతో మనస్థాపం చెంది ఇంట్లో ఎవరి లేని సమయంలో ఫ్యాన్‌కు ఉరి చేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. తండ్రి మహబుబ్ ఉస్సేన్ ఫిర్యాదు మేరకు బధవారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

- రాజకీయాలకు అతీతంగా సంక్షేమ ఫలాలు
- ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి


మహిళకు సంక్షేమ పథకాల బుక్‌లెట్‌ను అందజేస్తున్న ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు పోచా శీలా రెడ్డి, గుండం సూర్య ప్రకాష్ రెడ్డి

సంజామల: ప్రజా సంక్షేమమే వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ లక్ష్యమని, ఆ దిశగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాజకీయాలకు అతీతంగా పేదలందరికీ సంక్షేమ పథకాలు వర్తింపజేస్తున్నారని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి తెలిపారు. మండలంలోని కమలపూరి సచివాలయ పరిధిలోని వసంతాపురం, బొందలదిన్నె, హొత్రమాన్నె గ్రామాలలో బుధవారం ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి గడపగడప మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. కర్నూలు, నంద్యాల జిల్లాల ప్రచార విభాగం జోనల్ ఇన్‌చార్జ్ పోచా శీలా రెడ్డి, రాష్ట్ర అదనపు కార్యదర్శి, కేడీసీసీ బ్యాంక్ డైరెక్టర్ గుండం సూర్య ప్రకాష్ రెడ్డి, జిల్లా ప్రచార కార్యదర్శి సిద్దంరెడ్డి రామ్మోహన్ రెడ్డి, నాయకులు సత్యమయ్య, శివరామిరెడ్డి, సూర్యనారయణ రెడ్డి, ఎంపీడీఓ నాగకుమార్ తదితరలతో కలసి ఎమ్మెల్యే గ్రామాల్లో విస్తృతంగా పర్యటించారు. గడప గడపకు వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. అర్హత ఉండి కూడా సంక్షేమ పథకాలు ఏమైన రావాల్సి ఉందా అని అక్క, చెల్లెమ్మలను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా సమస్యలపై ఆరా తీశారు. విద్యుత్ స్థంబాలు ఏర్పాటు చేయించాలని, సీసీ రోడ్లు నిర్మించాలని ఆయా కాలనీల ప్రజలు ఎమ్మెల్యేకు విన్నవించగా వెంటనే నివేదికలు తయారు చేయాలని అధికారును ఆదేశించారు. ఏ ఒక్క అర్హుడికి అన్యాయం జరగకూడదని, అర్హుడైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తున్నామని అన్నారు.ప్రతి కుటుంబాన్ని సందర్శించి ఆయా కుటుంబాలకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల బ్రోచర్లను లబ్ధిదారులకు ఎమ్మెల్యే అందజేశారు. కార్యక్రమంలో వసంతాపురం సర్పంచ్ ఏరాశి రామ సుబ్బమ్మ, వైఎస్ర్సాసీపీ నాయకులు శ్రీనాథ్ రెడ్డి, రామకృష్ణారెడ్డి, సర్వేశ్వర్ రెడ్డి, రఘురాముడు, దుబ్బ పక్కిరెడ్డి, మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఓహెచ్‌ఆర్ ట్యాంక్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే

గడపగడపకు మన ప్రభుత్వంలో భాగంగా బొందలదిన్నె గ్రామంలో పర్యటించిన ఎమ్మెల్యే కాటసాని రూ.35 లక్షలతో 40 వేల లీటర్ల నీటి సామర్థ్యంతో నిర్మించిన ఓహెచ్ఆర్ ట్యాంక్‌ను ప్రజా ప్రతినిధులతో కలసి ఎమ్మెల్యే ప్రారంభించారు. ఎమ్మెల్యే కాటసాని మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి నాలుగున్నారేళ్ల పాలనలో ప్రతి కుటుంబం లబ్ధి చేకూర్చారన్నారు. సంక్షేమ ఫలాలను నేరుగా లబ్ధిదారుల బ్యాంక్ ఖాతాలకు జమచేస్తూ పేదల ఆర్థికాభివృద్ధికి చేయూతనిస్తున్నారని గుర్తు చేశారు. కమలపూరి సచివాలయ పరిధిలోని గ్రామాల ప్రజలకు దాదాపు రూ.21.81 కోట్లు ప్రత్యేక్షంగా పరోక్షంగా లబ్ధి చేకూరిందన్నారు. ప్రజల వద్దకే పాలన కొనసాగించేందుకు మరోమారు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని ఆశీర్వాదించాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోరారు.

ప్రయాణికులకు మెరుగైన సేవలు


బస్టాండ్ ప్రాంగణాన్ని పరిశీలిస్తున్న శ్రీనివాసులు

డోన్ టౌన్ : ప్రయాణికులకు మెరుగైన సేవలందించడమే తమ సంస్థ లక్ష్యమని జిల్లా ప్రజారవాణా అధికారి శ్రీనివాసులు అన్నారు. బుధవారం డోన్ పర్యటనకు వచ్చిన ఆయన డోన్ ఆర్టీసీ డిపోలో గ్యారేజ్‌ను, బస్టాండ్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సౌఖర్యార్థం బస్టాండ్ ప్రాంగణాలను ఆదునీకరిస్తున్నట్లు తెలిపారు. ఈయన వెంట డోన్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ జోసఫ్ తదితరులు ఉన్నారు.

వైఎస్సార్ సీపీ కార్యకర్త మృతి

బేతంచెర్ల: పట్టణంలోని దుర్గాపేట కాలనీకి చెందిన వైఎస్సార్‌సీపీ కార్యకర్త తెల్ల బాల మద్ది అనారోగ్యంతో మరణించారు. ఎంపీపీ బుగ్గన నాగభూషణం రెడ్డి, నగర పంచాయతీ చైర్మన్ చలం రెడ్డి , వైఎస్సార్‌సీపీ నాయకులు నాగేశ్వరరావు, ఎద్దులన్న, శ్రీను, తెల్ల బాల మద్దిలేటి మృత దేహం పై పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు.

ఓటర్ల జాబితాపై అభ్యంతరాలు తెలపండి

- ఆర్డీఓ వెంకటరెడ్డి


సమావేశంలో మాట్లాడుతున్న ఆర్డీఓ వెంకటరెడ్డి

డోన్ : ఓటర్ల జాబితాలో ఏవైనా అభ్యంతరాలు ఉంటే తెలుపాలని రెవెన్యూ డివిజనల్ అధికారి వెంకటరెడ్డి అఖిలపక్ష పార్టీ నాయకులకు సూచించారు. స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో బుధవారం ఆయన వైఎస్సార్‌సీపీ, కాంగ్రెస్, టీడీపీ, సీపీఐ, సీపీఎం, జనసేన తదితర రాజకీయపార్టీ నాయకులతో ఆర్డీఓ సమావేశమయ్యారు. ఫారం 6, 7, 8ల గురించి చర్చించారు. ఓటర్ల జాబితాలో ఏవైనా తప్పులు జరిగివుంటే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని ఆర్డీఓ సూచించారు. డబుల్ ఓట్లు ఉన్నా చెప్పాలని, వెంటనే తొలగిస్తామని హామీ ఇచ్చారు. సమావేశంలో ఎలక్షన్ డీటీ మధుసూదన్‌రావ్ తదితరులు పాల్గొన్నారు.

మోడల్ నియోజకవర్గంగా డోన్


గోరు కల్లు రిజర్వాయర్ వద్ద పనులను పరిశీలిస్తున్న ప్రజాప్రతినిధులు


డోన్ పట్టణంలో 100 పడకల ఆసుపత్రి నిర్మాణ పనులను పరిశీలిస్తున్న మంత్రి బుగ్గన తనయుడి అర్జున్ రెడ్డి, నగర పంచాయతీ చైర్మన్ చలం రెడ్డి

బేతంచెర్ల: సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి డోన్‌ను మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతున్నారని నగర పంచాయతీ చైర్మన్ చలం రెడ్డి, ఉర్దూ అకాడమీ కమిటీ సభ్యులు ముర్తుజావలి అన్నారు. బుధవారం నవనిర్మాణ యాత్రలో భాగంగా డోన్ నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనులను కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ నాయకులు సందర్శించారు. ముందుగా మండల పరిధిలోని గోరుమాను కొండ వద్ద రూ.36 కోట్లతో నిర్మిస్తున్న బీసీ బాలుర రెసిడెన్సియల్ స్కూల్, కళాశాల నిర్మాణ పనులను పరిశీలించారు. పాణ్యం మండలంలోని గోరుకల్లు రిజర్వాయర్ నుంచి వాటర్ గ్రిడ్ పథకం కింద తాగునీటి సరఫరా చేసేందుకు రూ. 330 కోట్లతో చేపట్టిన పైపులైన్, బుగ్గానిపల్లె తండా దగ్గర నీరు శుద్ధి చేసే ట్రీట్‌మెంట్‌ప్లాంట్ నిర్మాణ పనులను పరిశీలించారు. మెగా ప్రాజెక్టు ఇంజినీర్లు నీటి సామర్థ్యం, నీటిశుభ్రత, పంపింగ్ విధానంపై ప్రజా ప్రతినిధులకు అవగాహన కల్పించారు.

డోన్ పట్టణంలో అభివృద్ధి పనుల పరిశీలన

డోన్ పట్టణంలో 100 పడకల ఆసుపత్రి, ఐటీఐ కళాశాల, ఇండోర్ స్టేడియం, నూతన మున్సిపల్ కార్యాలయం, నగర వనం తదితర అభివృద్ధి పనులను ప్రజా ప్రతినిధులతో కలిసి మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి తనయుడు అర్జున్ రెడ్డి పరిశీలించారు. కార్యక్రమంలో వాల్మీకి ఫెడరేషన్ డైరక్టర్ మురళీకృష్ణ, నగర పంచాయతీ వైస్ చైర్మన్ నాగ వెంకటేశ్వర్లు, కౌన్సిలర్లు చింతల నాగిరెడ్డి, మధు, కోట్ల మధు, వైఎస్సార్ మండల, పట్టణ కన్వీనర్లు తిరుమలేశ్వర్‌రెడ్డి, ఖాజా హుసేన్ వైఎస్సార్‌సీపీ నాయకులు బాబుల్ రెడ్డి, గూని నాగరాజు, దస్తగిరి, రాముడు, ఖాజా, సలీమ్ , జశ్వంత్ రెడ్డి, డక్కి శేఖర్, శేఖరయ్య, శేఖర్ రెడ్డి ,పిట్టల జాకీర్, ఎద్దులన్న పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ


వనం నాగభూషణంశర్మకు రూ.లక్ష చెక్కును అందజేస్తున్న నాయకులు


చిన్నమల్కాపురంలో వంకం యశోధకు చెక్కును అందజేస్తున్న ఉప సర్పంచ్ బుగ్గన రాజేశ్వరరెడ్డి

డోన్ : ముఖ్యమంత్రి సహాయ నిధి కింద డోన్ మండలానికి చెందిన ఇద్దరికి మంజూరైన చెక్కులను ప్రజాప్రతినిధులు బుధవారం అందజేశారు. చిన్న మల్కాపురం గ్రామానికి చెందిన వంకం యశోధ కంటికి శస్త్రచికిత్స చేయించుకుని సీఎం సహాయనిధికి దరఖాస్తు చేసుకోగా రూ.52 వేలు మంజూరు అయ్యింది. ఈ చెక్కును లబ్ధిదారుడికి మల్కాపురం ఉప సర్పంచ్ బుగ్గన రాజేశ్వరరెడ్డి, మాజీ ఎంపీటీసీ బద్దల నాగరాజులువె వైఎస్సార్‌సీపీ నాయకులు మహానందిరెడ్డి, మోకు మద్దయ్య, శివనాగమద్దయ్య, లక్ష్మన్న తదితరులు అందజేశారు. అదేవిధంగా పట్టణానికి చెందిన వనం నాగభూషణం శర్మకు సీఎం సహాయనిధి కింద మంజూరైన రూ.లక్ష చెక్కును రాష్ట్ర మీట్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీరాములు, ఎంపీపీ రేగటి రాజశేఖర్ రెడ్డి, మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ మల్లెంపల్లె రామచంద్రుడు, చనుగొండ్ల మాజీ సర్పంచ్ దేవేంద్ర అందజేశారు.


చెక్కును అందజేస్తున్న ఎంపీపీ బుగ్గన, సర్పంచ్ చిట్టె వేణుగోపాల్

బేతంచెర్ల: మండల పరిధిలోని సీతారామాపురం గ్రామానికి చెందిన రాయల్ దివ్యకు ఆరోగ్య ఖర్చుల నిమిత్తం మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి చొరవతో సీఎం రిలీఫ్ ఫండ్ రూ.1,80,000 మంజూరైంది. బుధవారం స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో ఎంపీపీ బుగ్గన నాగభూషణం రెడ్డి, సీతారామాపురం సర్పంచ్ చిట్టె వేణుగోపాల్ రెడ్డి చేతుల మీదుగా లబ్ధిదారుని కుటుంబ సభ్యులకు చెక్కు అందజేశారు.

పండుగలా పింఛన్ల పంపిణీ


నందివర్గంలో వృద్ధురాలికి పింఛన్ ఇస్తున్న వలంటీర్


నంద్యాలలో పింఛన్ అందిస్తున్న వలంటీర్ విశ్వం


మెట్టుపల్లె వృద్ధుడికి పింఛన్ అందిస్తున్న ఎంపీడీఓ వెంకటేశ్వరరెడ్డి

బనగానపల్లె/సంజామల/ అవుకు: పింఛన్ల పంపిణీ బుధవారం పండుగలా సాగింది. బనగానపల్లె మండలంలో మొదటి రోజు 91 శాతం వైఎస్సార్ పింఛన్‌కానుక పంపిణి చేసినట్లు ఎంపీడీఓ శివరామయ్య తెలిపారు. సంజామల మండలంలో మొత్తం 5,294 మంది పింఛన్ లబ్ధిదారులు ఉండగా రాత్రి వరకు 3,764 మందికి వలంటీర్లు పింఛన్‌సొమ్ము అందజేశారు. 71.10 శాతం పంపిణీ పూర్తి చేసినట్లు ఎంపీడీఓ నాగకుమార్ తెలిపారు. ఆకుమల్లకు చెందిన వృద్ధురాలు మంగళి అచ్చెమ్మ అనారోగ్యంతో నంద్యాలలో ఉన్న కుమారుడు దగ్గర వెళ్లింది. వలంటీర్ విశ్వం వృద్ధురాలి దగ్గరకు వెళ్లి పింఛన్ సొమ్ము అందజేశారు. అవుకు మండల పరిధిలో వేకువజాము నుంచే పింఛన్‌ల పంపిణీ ప్రారంభమైంది. పింఛన్ పంపిణీని ఎంపీడీఓ వెంకటేశ్వర రెడ్డి పరిశీలించారు. కొందరు లబ్ధిదారులకు వలంటీర్‌తో కలిసి ఎంపీడీఓ పింఛన్ సొమ్ము అందజేశారు. మండలంలో 6,837 మంది లబ్ధిదారుల ఉండగా మొదటిరోజు 2,983 మందికి పంపిణీ చేశామని ఎంపీడీఓ తెలిపారు.

పింఛన్ల పంపిణీలో డోన్ అర్బన్ ప్రథమ స్థానం

డోన్‌టౌన్/ప్యాపిలి : సామాజిక పింఛన్ల పంపిణీలో డోన్ అర్బన్ జిల్లాలో అగ్రస్థానంలో నిలిచిందని మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్, కమిషనర్ వెంకటరామిరెడ్డి తెలిపారు. పట్టణ పరిధిలో 5,539మంది పింఛన్ లబ్ధిదారులు ఉండగా 4, 957మందికి నగదు అందజేసి 89.48శాతం పూర్తి చేశామన్నారు. అదేవిధంగా డోన్ మండలంలో 7,776 మంది పింఛన్‌దారులు ఉండగా 5,505 పంపిణీ చేసి 70.79శాతం పూర్తి చేశామని ఎంపీడీఓ శ్రీనివాసులు తెలిపారు. ప్యాపిలి మండలంలో మొదటి రోజే 70 శాతం పింఛన్ల పంపిణీ పూర్తయింది. మొత్తం 9,086 పింఛన్లకు గాను 5,994 పింఛన్లు పంపిణీ చేసినట్లు ఎంపీడీఓ ఫజుల్ రహిమాన్ తెలిపారు. బేతంచెర్ల మండలంలోని గ్రామీణ ప్రాంతాలలో 6,224 మందికి గాను 3,484 పింఛన్ సొమ్ము అందజేశామని ఎంపీడీఓ దస్తగిరి బాబు తెలిపారు. అదేవిధంగా బేతంచెర్ల పట్టణంలో 4,287 కు గాను 2295 పింఛన్ సొమ్ము అందజేశామని నగర కమిషనర్ రమేష్ బాబు తెలిపారు.


వృద్ధురాలికి పింఛన్ పంపిణీ చేస్తున్న వెల్ఫేర్ సెక్రెటరీ


వృద్ధురాలి ఫేస్ అథెంటికేషన్ చేస్తున్న సంక్షేమ కార్యదర్శి


ఎం.పేండేకల్లు గ్రామంలో పింఛన్ కానుకను అందజేస్తున్న దృశ్యం

సన్మానం


కంబగిరిని సత్కరిస్తున్న ఉపాధ్యాయులు

డోన్ టౌన్ : పట్టణ సమీపంలోని ఏపీ మోడల్ స్కూల్లో విద్యార్థుల సౌకర్యార్థం క్రీడా ప్రాంగణాన్ని కాంట్రాక్టర్ కంబగిరిని తన సొంత నిధులతో బాగు చేయించారు. నాలుగు ఎకరాల ప్రాంగణంలో పిచ్చి మొక్కలు, ముళ్ల చెట్లు పెరిగి విద్యార్థులకు అసౌకర్యంగా మారింది. దీంతో కాంట్రాక్టర్ సొంత ఖర్చులతో మొక్కులు, చెత్తచెదాన్ని తొలగించి బాగు చేయించారు. ఈ మేరకు బుధవారం ప్రిన్సిపాల్ జాస్మిన్ ఆధ్వర్యంలో కాంట్రాక్టర్ కంబగిరిని ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు.

నేడు గడపగడపకు మన ప్రభుత్వం

అవుకు: మండల కేంద్రం అవుకు రెండవ గ్రామ సచివాలయ పరిధిలో గురువారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వైఎస్సార్ సీపీ జిల్లా ప్రచార కార్యదర్శి సిద్దంరెడ్డి రామ్మోహన్ రెడ్డి తెలిపారు. ఉదయం 8.30 గంటలకు ప్రారంభమయ్యే కార్యక్రమానికి ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి హాజరవుతారని, అధికారులతో కలిసి ఇంటింటికీ తిరిగి ప్రజా సమస్యలు తెలుసుకుంటారన్నారు. ఎంపీపీ, జెడ్పీటీసీ, ప్రజా ప్రతినిధులు, నాయకుల్లు హాజరవ్వాలని కోరారు.

నేడు ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం

బనగానపల్లె : మండలంలోని పలుకూరు గ్రామ సచివాలయం–2 పరిధిలో గురువారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ శివరామయ్య తెలిపారు. డాక్టర్లు ఫిరోజ్, శివశంకరుడు తదితరులు ప్రజలకు అన్నిరకాల ఆరోగ్య పరీక్షలు నిర్వహించి ఉచిత మందులు పంపిణీ చేస్తారని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

రోడ్డు ప్రమాదంలో గాయాలు

డోన్ టౌన్ : మండల పరిధిలోని కన్నపకుంట గ్రామ సమీపంలో బుధవారం జీపు బైకును ఢీ కొనడంతో బైకుపై వెళ్తున్న నాగరాజు, మద్దయ్యకు గాయాలు అయ్యాయని రూరల్ ఎస్‌ఐ సుధాకర్ రెడ్డి తెలిపారు. బైకుపై ప్యాపిలి మండలం జలదుర్గం గ్రామానికి వ్యక్తిగత పనులపై వెళ్లి తిరిగి వస్తుండగా కర్ణాటక రాష్ట్రానికి చెందిన క్రూయిజర్ జీపు డోన్ నుంచి గార్లదిన్నె వైపు వెళ్తూ గ్రామ సమీపంలో ఢీకొట్టింది. క్షతగాత్రులను డోన్ ప్రభుత్వ వైద్యశాలకు తరలించగా ప్రథమ చికిత్సల అనంతరం మెరుగైన వైద్యం కోసం కర్నూలుకు తరలించినట్లు ఎస్ఐ తెలిపారు.

17 నుంచి రాష్ట్ర మహాసభలు

డోన్ టౌన్ : నంద్యాల పట్టణంలో ఈ నెల 17,18,19వ తేదీలలో జరిగే మహిళా సమాఖ్య 15వ రాష్ట్ర మహాసభలకు మహిళలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి జయప్రదం చేయాలని సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి సుగుణమ్మ కోరారు. స్థానిక సీపీఐ కార్యాలయంలో బుధవారం రాష్ట్ర మహాసభలకు సంబంధించిన పోస్టర్లను విడుదల చేశారు. జిల్లా ఉపాధ్యక్షురాలు లక్ష్మీదేవి, జిల్లా సహాయ కార్యదర్శి రజితమ్మ తదితరులు పాల్గొన్నారు.


సంక్షేమ సారథి జగనన్న మళ్లీ సీఎం కావాలి


కోవెలకుంట్లలో శేఖర్‌యాదవ్, తదితరులను సత్కరిస్తున్న వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి కర్రా

- కోవెలకుంట్లకు చేరిన పాదయాత్ర

కోవెలకుంట్ల: పేద, సామాన్య, మధ్యతరగతి వర్గాల అభ్యున్నతికి నిరంతరం పాటు పడుతున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ సీఎం అవుతారని వైఎస్సార్ జిల్లా ప్రొద్దుటూరు మండల అధ్యక్షుడు శేఖర్‌యాదవ్ అన్నారు. మళ్లీ జగనన్నే సీఎం కావాలని, ప్రొద్దుటూరు ఎమ్మెల్యే రాచమల్లు శివ ప్రసాదరెడ్డి మూడోసారి ఎమ్మెల్యేగా గెలుపొంది హ్యాట్రిక్ సాధించాలని కోరుతూ గత నెల 30వ తేదీన శేఖర్‌యాదవ్ చేపట్టిన పాదయత్ర బుధవారం కోవెలకుంట్ల మండలంలోని గుళ్లదూర్తి చేరుకుంది. గ్రామ వైఎస్సార్ సీపీ నాయకులు పేరా నాగార్జునరెడ్డి, పాట్టిపాటి శ్రీనివాసరెడ్డి, వెంకటసుబ్బారెడ్డి, రుషికేశ్వరరెడ్డి, పార్టీ ఉయ్యాలవాడ మండల అధ్యక్షుడు బుడ్డా చంద్రమోహన్‌రెడ్డి, తదితరులు శేఖర్‌యాదవ్‌తో పాటు పాదయాత్రలో చేస్తున్న పోలీస్ కంప్‌లెట్ అథారిటీ మెంబర్ కాకర్ల నాగశేషారెడ్డి, ప్రొద్దుటూరు వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు మార్తల ఓబుళరెడ్డి, రాజుపాలెం మండల అధ్యక్షుడు గుద్దేటి రాజారాంరెడ్డి, మాజీ జెడ్పీటీసీ వెంకటసుబ్బయ్య, విష్ణు, రాము, బోసులకు ఘనస్వాగతం పలికారు. గుళ్లదూర్తి నుంచి పాట్టిపాడు మీదుగా పాదయాత్ర కోవెలకుంట్ల పట్టణానికి చేరుకోగా వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి కర్రా హర్షవర్ధన్‌రెడ్డి, మేజర్ గ్రామ పంచాయతీ ఉపసర్పంచ్ జీసీఆర్ సూర్యనారాయణరెడ్డి, న్యాయ విభాగం జిల్లా కార్యదర్శి మధుసూదన్‌రెడ్డి, రైతు సంఘం అధ్యక్షుడు కానాల రవీంద్రనాథరెడ్డి, సంజామల మండల ఉపాధ్యక్షుడు చిన్నబాబు, వైఎస్సార్‌సీపీ నాయకులు కర్రా తేజారెడ్డి, సహదేవరెడ్డి, గుద్దేటి చంద్రశేఖర్‌రెడ్డి, గద్దం వరప్రసాదరెడ్డి, తదితరులు పూలమాలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా శేఖర్ యాదవ్ మాట్లాడుతూ పేదవారు ఆర్థిక బలోపేతం కావాలన్న సంకల్పంతో సీఎం జగన్ మోహన్‌రెడ్డి నవరత్న పథకాల ద్వారా బడుగు, బలహీన వర్గాలకు చేయూతనిచ్చారన్నారు.

పాత మునిసిపల్ భవనంలోకి సచివాలయ కార్యాలయాలు


ఐదవ సచివాలయంలో సౌకర్యాలపై కమిషనర్‌తో చర్చిసస్తున్న చైర్మన్ రాజేష్

డోన్ : స్థానిక పాతపేటలో అద్దెభవనాల్లో నిర్వహిస్తున్న 4, 5 సచివాలయాలను అధికారులు పాత మున్సిపల్ కార్యాలయ భవనంలోకి మార్చారు. మునస్సిపల్ కార్యాయాన్ని కొత్తభవనంలోకి మార్చినందున ప్రజల సౌకర్యార్థం పాతభవనంలోకి సచివాయాలను ఏర్పాటు చేశామని కమీషనర్ వెంకట్రామిరెడ్డి తెలిపారు. ఈ మేరకు మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్, వైస్‌చైర్మన్ కోట్రికె హరికిషన్, టౌన్‌ప్లానింగ్ అధికారి అంజద్‌బాషా తదితరులు సచివాలయ భవనాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. సౌకర్యాలపై కమిషనర్‌తో వారు చర్చించారు.

ఘనంగా ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవం


ఆవోపా ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు విగ్రహానికి నివాళర్పిస్తున్న ఆర్యవైశ్యులు

డోన్ టౌన్ : తెలుగు భాష సంయుక్త రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ఏర్పడడానికి తన ప్రాణాలను పణంగా పెట్టిన అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగాలు మరువలేనివని మున్సిపల్ వైస్ చైర్మన్, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కోట్రికె హరికిషన్ అన్నారు. ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవాన్ని పురష్కరించుకొని రైల్వేగేట్ల సమీపంలో ఉన్న పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఆవోపా సంఘం అధ్యక్ష, కార్యదర్శులు మాకం క్రిష్ణకిశోర్, జొన్నల గడ్డ శ్రీనివాసులు, కోశాధికారి, సుదర్శన్ రావ్, ఆర్యవైశ్య సంఘం కార్యదర్శి వెంకటరంగయ్య, కోశాధికారి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవాన్ని పురష్కరించుకొని పాతపేట ప్రభుత్వ పాఠశాలలో పొట్టి శ్రీరాములు చిత్రపటానికి హెచ్‌ఎం పద్మావతి ఆద్వర్యంలో ఉపాద్యాయులు, విద్యార్థులు పూలమాలలువేసి నివాలర్పించారు.

పొట్టి శ్రీరాములు త్యాగాలు చిరస్మరణీయం

బనగానపల్లె రూరల్ : ఆంధ్రరాష్ట్ర ఏర్పాటులో అమరజీవి పొట్టి శ్రీరాములు చేసిన త్యాగాలు ప్రతి ఒక్కరూ గుర్తు చేసుకోవాలని ప్రపంచ ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు టంగుటూరి శీనయ్య అన్నారు. బుధవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సావాన్ని ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పాతబస్టాండ్ సమీపంలోని పొట్టి శ్రీరాములు సర్కిల్‌లో ఆయన విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళుర్పించారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షులు జి వేణుగోపాల్‌శెట్టి, శాశ్వత గౌరవాధ్యక్షుడు పీఎస్ఎస్ నారాయణ, జక్కానాగరాజు, నల్లగట్ల వెంకటేశ్వర్లు, జంగంశెట్టి, శివరాజ్, భరతుడు, డి వెంకటసుబ్బయ్య, గుండ శ్రీనివాసులు, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

కొలిమిగుండ్ల: ఆంధ్రరాష్ట్రం కోసం పొట్టిశ్రీరాములు చేసిన త్యాగం మరువలేనిదని ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు దండువీరయ్య పేర్కొన్నారు. బుధవారం కొలిమిగుండ్లలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన అమరజీవి త్యాగాలను గుర్తు చేశారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు క్రిష్ణయ్య,నాయకులు వీరయ్య,సిద్దయ్య,ఓబులేసు,శంకర్ తదితరులు పాల్గొన్నారు.

బేతంచెర్ల: తెలుగు భాష ప్రయుక్త రాష్ట్రం కోసం 58 రోజులు ఆమరణ నీరహార దీక్ష చేసి, ఆత్మ బలిదానం చేసిన పొట్టి శ్రీరాములు త్యాగ ఫలమే నేటి ఆంధ్రప్రదేశ్ అని హెచ్‌ఎం మద్దిలేటి రెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని గోర్లగుట్ట ప్రాథమికోన్నత పాఠశాల్లో ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవం సందర్భంగా పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ప్యాపిలి: అమరజీవి పొట్టి శ్రీరాములు ప్రాణత్యాగ ఫలితమే ఆంధ్రప్రదేశ్ ఆవిర్భావం అని మెట్టుపల్లి ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం రవీంద్ర గుప్త అన్నారు. స్థానిక పాఠశాలలో బుధవారం ఆంధ్రప్రదేశ్ ఆవిర్భావ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు చిన్నప రెడ్డి, రమాదేవి, శివ తదితరులు పాల్గొన్నారు.